# ప్రకృతి వైపరీత్యాలు (Natural Hazards)

1. ప్రాణాలకు, నిర్మాణాలలకు ప్రమాదకరంగా ప్రకృతి సిద్ధంగా సంభవించే ప్రక్రియలే?

జ. ప్రకృతి వైపరీత్యాలు

2. ప్రకృతి వైపరీత్యాల మూలంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం సంభవిస్తే వాటిని ఏమంటారు?

జ. వినాశనాలు

3. ప్రపంచంలో ప్రతి సంవత్సరం సంభవించే మరణాల్లో ప్రకృతి వైపరీత్యాల మూలంగా సంభవించే మరణాలు సుమారు?

జ. 4 శాతం

4. పొడిగా ఉండే భూభాగం మీదకు సాధారణ పరిమితులను దాటి నీరు పొంగి ప్రవహించడం?

జ. వరద

5. ప్రకృతి వైపరీత్యాలన్నింటిలోను ఎక్కువగా సంభవించేది?

జ. వరదలు

6. నేలలు ఎక్కువగా నీటిని నిలిపి ఉంచే సామర్థ్యాన్ని కోల్పోవడానికి కారణం ?

జ. అడవుల నరికివేత, నగరీకరణ

7. అత్యంత వేగంగా ప్రవహించే వరదనీటి ప్రవాహం లోతు?

జ. ఆరు అంగుళాలు

8. 2009 మే 26న భారతదేశంలోని పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌ల్లో సంభవించిన తుఫాన్ పేరు?

జ. ఐలా

9. 2005 ఆగస్టులో కత్రినా హరికేన్ సంభవించిన దేశం?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

10. క్రీ.శ. 715లో ఈజిప్టు దేశస్థులు భూ జలతలాన్ని కొలవడం ద్వారా వరదలు సంభవించే పరిస్థితుల్లో ప్రజలను హెచ్చరించడానికి ఏ సాధనాన్ని నిర్మించారు?

జ. నైలో మీటరు

11. వరద తాకిడికి గురయ్యే ప్రాంతాలను రక్షించేందుకు భారీ అవరోధాలు(Barriers)ను నిర్మించింది ?

జ. నెదర్లాండ్స్, ఇంగ్లండ్, జపాన్ దేశాలు

12. వరద మైదానాలనే వరద నిరోధకాలుగా ఉపయోగించుకొంటున్న దేశం?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

13. వరదల ప్రభావానికి తరచూ గురయ్యే ప్రాంతాలను ఖాళీగా వదిలి పెడుతున్న దేశం?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

14. ఏదైనా ప్రాంతంలో ఓ సంవత్సరంలో కురవ వలసినంత వర్షం కురవక తగిన నీరు లభించకపోతే దాన్నేమంటారు?

జ. కరువు (లేదా) క్షామం

15. కరువు తీవ్రతను నిర్ణయించడంలో ప్రామాణికంగా తీసుకునే అంశాలు?

జ. ప్రవాహాల స్థితి, జలాశయాల నీటిమట్టాలు, భూజలతలం

16. అవపాత క్షీణత, క్షామం ఏ పరిస్థితుల్లో సంభవిస్తాయి?

జ. గాలిలో ఆర్ద్రత తగ్గి, పీడనం సాధారణ స్థాయికంటే పెరగడం

17. మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు మార్పు చెంది జల ప్రాంతాలు నిర్జల ప్రాంతాలుగాను, నిర్జల ప్రాంతాలు జల ప్రాంతాలుగాను మార్పు చెందే పరిస్థితి?

జ. ఎల్నినో

18. వ్యవసాయానికి, భవన నిర్మాణానికి, అడవులను నరికివేయడం మూలంగా ఏర్పడే ఫలితం?

జ. మృత్తికా క్రమక్షయం తద్వారా క్షామం

19. కరువులు ఏర్పడడం వల్ల ఉత్పన్నమయ్యే పర్యావరణ సమస్యలు?

జ. వృక్షాలు చీడపీడలకు గురికావడం, క్రమక్షయం పెరిగిపోవడం, జీవన పరిస్థితులు క్షీణించడం, ఎండిపోయిన వృక్షజాలం మూలంగా అగ్నిప్రమాదాలు, ఎడారులు ఏర్పడడం

20. కరువులు సంభవించడం వల్ల ఉత్పన్నమయ్యే సాంఘిక దుష్ఫలితాలు?

జ. వినియోగ దారుల మధ్య ఘర్షణలు, నీటి సరఫరా విషయంలో ధనిక, పేద వర్గాల మధ్య అసమానతలు, ప్రాంతీయ అసమానతలు

SAKSHI

21. కరువులు సంభవించడం వల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక సమస్యలు?

జ. ఆహార కొరత, నిరుద్యోగం మూలంగా ప్రజలు పట్టణాలకు వలస వెళ్లడం, పేదరికం పెరుగుదల

22. పరిసర ప్రాంతాలనుంచి అల్పపీడన కేంద్రం వైపునకు సర్పిలాకారంగా వీచే పవన వ్యవస్థ?

జ. చక్రవాతం

23. చక్రవాతాలను వాడుక భాషలో ఏమంటారు?

జ. గాలివాన

24. భూమి ఉపరితలంపై సముద్రమట్టం వద్ద నమోదు అయ్యే అత్యల్ప వాతావరణ పీడనాలు ఎక్కడ నమోదయ్యాయి?

జ. ఉష్ణమండల చక్రవాత కేంద్రాల వద్ద

25. చక్రవాతంలోని గాలులు ఉత్తరార్ధ గోళంలో ఎలా తిరుగుతాయి?

జ. అపసవ్యంగా

26. చక్రవాతంలోని గాలులు దక్షిణార్ధ గోళంలో ఎలా తిరుగుతాయి?

జ. సవ్యదిశలో

27. ఫిలిప్పీన్స్‌లో చక్రవాతాలను ఏమని పిలుస్తారు?

జ. బగూయియేస్

28. తూర్పు ఆసియాలో చక్రవాతాలను ఏమని పిలుస్తారు?

జ. టైఫూన్లు

29. ఉత్తర హిందూ మహాసముద్ర హరివాణంలో చక్రవాతాలు ఏ కాలంలో సంభవిస్తాయి?

జ. ఏప్రిల్ నుంచి డిసెంబర్ మధ్య

30. ప్రపంచంలో చక్రవాత సంబంధిత మరణాలు అత్యధికంగా సంభవించే హరివాణం?

జ. ఉత్తర హిందూ మహాసముద్రం

31. బంగ్లాదేశ్‌లో 1970 నవంబర్‌లో సంభవించిన చక్రవాతం?

జ. భోలా తుఫాను

32. చైనాలో 1975 ఆగస్టులో సంభవించిన తుఫాను?

జ. నైనా తుఫాను

33. కత్రినా హరికేన్ ఎప్పుడు ఎక్కడ సంభవించింది?

జ. 2005 ఆగస్టు, అమెరికా సంయుక్త రాష్ట్రాలు

34. టిప్ అనే టైఫూను ఎప్పుడు ఎక్కడ సంభవించింది?

జ. 1979 అక్టోబర్, మైక్రోనీషియా

35. ఆస్ట్రేలియాలో 1974 డిసెంబర్‌లో సంభవించిన తుఫాను?

జ. ట్రేసి

36. బలమైన చక్రవాతం మధ్యలో గాలి అవ్యతం చెందే ప్రాంతాన్ని ఏమంటారు?

జ. చక్రవాత కేంద్రం

37. చక్రవాత కేంద్ర వ్యాసం ఎంతవరకు ఉండొచ్చు?

జ. 3 కి.మీ. నుంచి 370 కి.మీ. వరకు

38. చక్రవాత కేంద్రం చుట్టూ ఉన్న ఉరుములతో కూడిన, భారీ వర్షపాతం సంభవించే ప్రాంతాన్ని ఏమంటారు?

జ. కేంద్ర కుడ్యం

39. తుఫాను గాలుల వల్ల సంభవించే నష్టం అత్యధికంగా ఎక్కడ ఉంటుంది?

జ. కేంద్ర కుడ్యం తీరాన్ని దాటిన ప్రదేశంలో

40. చక్రవాత కేంద్ర మధ్యభాగం, తీరాన్ని దాటిన ప్రాంతాన్ని ఏమంటారు?

జ. లాండ్‌ఫాల్

41. బలహీన పడుతున్న చక్రవాతాలు ఏ పాంతాల్లో భారీ వర్షపాతాన్ని కలిగిస్తాయి?

జ. పర్వత ప్రాంతాలు

42. చక్రవాతాలు ఏ ప్రాంతాల్లో ఏర్పడతాయి?

జ. పసిఫిక్, అట్లాంటిక్, హిందూ మహాసముద్రాల్లోని ఉష్ణమండల ప్రాంతాల్లో

43. దక్షిణ అట్లాంటిక్ సముద్రంలో సంభవించిన మొట్టమొదటి చక్రవాతం?

జ. కాటరీనా, 2004 మార్చి26

44. చక్రవాతాలు అత్యధికంగా భూమధ్య రేఖకు ఇరువైపులా ఏ అక్షాంశాల మధ్య సంభవిస్తాయి?

జ. $10^0$ నుంచి $30^0$

45. UNO కు చెందిన శీతోష్ణస్థితి మార్పులను పరిశీలించే అంతర్జాతీయ వేదిక?

జ. IPCC

46. IPCC అంటే ?

జ. Inter Governmental Panel on Climate Change

47. సునామి అనే పదం ఏ భాషకు చెందింది?

జ. జపనీస్

48. సునామి అంటే?

జ. భూకంప సముద్ర తరంగం

49. ఏర్పడ్డ ప్రాంతంలోనే కాకుండా సుదూర ప్రాంతాల్లోనూ తీవ్రమైన నష్టాన్ని కలిగించే భారీ భూకంప సముద్ర తరంగాలను ఏమంటారు?

జ. సునామీలు

50. సునామీలు ఏర్పడ్డానికి కారణాలు?

జ. భూకంపాలు, భారీ భూపాతాలు, అగ్ని పర్వత ఉద్భేదనం, భారీ ఉల్క ఢీ కొట్టడం

51. సునామీలు అత్యధికంగా వేటి వల్ల సంభవిస్తాయి?

జ. భూకంపాలు

52. సునామీలు ఏర్పడ్డప్పుడు సముద్ర తరంగాల ఎత్తు ఎంతవరకు పెరుగుతుంది?

జ. 30మీ నుంచి 65 మీ వరకు

53. క్రీ.పూ. 1650లో గ్రీస్ దేశానికి చెందిన శాంటోరిన అగ్ని పర్వత ఉద్భేదన ఫలితంగా ఏర్పడిన సునామీవల్ల ధ్వంసమైన ద్వీపం?

జ. క్రీటు

54. పోర్చుగల్‌లోని లిస్బన్ నగర జనాభాలో 1/3 వంతు జనాభా మరణించిన సునామీ ఎప్పుడు ఏర్పడింది?

జ. క్రీ.శ. 1775

55. క్రీ.శ. 1883లో ఇండోనేషియాలో వచ్చిన సునామీకి కారణం?

జ. క్రాకటోవాలో అగ్ని పర్వత ఉద్భేదనం

56. 1960 మే 22న 20 వ శతాబ్దపు అత్యంత తీవ్రమైన భూకంపంగా రిక్టర్ స్కేలుపై 9.5గా నమోదైన ప్రాంతం?

జ. చిలీ దేశపు మధ్య దక్షిణ తీర ప్రాంతం

57. క్రీ.శ. 2004లో సంభవించిన సునామీ ఏ సముద్రంలో సంభవించింది?

జ. హిందూ మహా సముద్రం

58. భారీ సునామీల నుంచి తట్టుకోవడానికి అవరోధాలను నిర్మించిన దేశం?

జ. జపాన్

59. సునామీ నివారణ చర్యలు?

జ. కచ్చా భూములు లేదా చిత్తడి నేలలు, మడ అడవులు, కొబ్బరితోపులు, చౌకమానం తోటలు

60. టోర్నడోలు అనే పదం ఎలా వచ్చింది?

జ. స్పానిష్ భాషలోని ట్రోనడా నుంచి

61. స్పానిష్ భాషలో ట్రోనడా అంటే?

జ. ఉరుములతో కూడిన తుఫాను

62. క్యుములోనింబస్ మేఘాన్ని నిటారుగా భూమి ఉపరితలంతో కలుపుతూ ఏర్పడ్డ తీవ్రమైన సుడిగాలి?

జ. టోర్నడో

63. టోర్నడో ఏ ఆకారంలో కనిపిస్తుంది?

జ. ద్రవీభవన శంకు ఆకార గొట్టం

64. సూపర్‌వెల్స్ అంటే?

జ. ఓ రకమైన ఉరుముల తుఫాను

65. సూపర్‌వెల్స్ ఎక్కడ ఉంటాయి?

జ. మాధ్యమిక చక్రవాతాలు

64. టోర్నడోల్లోని గాలులు సాధారణంగా ఉత్తరార్థ గోళం ఎలా తిరుగుతాయి?

జ. అపసవ్యంగా

65. టోర్నడోల వల్ల సంభవించిన విధ్వంసం ఆధారంగా వాటిని వర్గీకరించేందుకు ఉపయోగించేది?

జ. ఫూజితా స్కేలు

66. ఫూజితా స్కేలును ఎప్పటినుంచి ఉపయోగిస్తున్నారు?

జ. 2007 ఫిబ్రవరి 1

67. EF స్థాయి టోర్నడో మూలంగా సంభవించే నష్టం?

జ. వృక్ష సంపద దెబ్బతింటుంది.

SAKSHI